ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 21.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణతో సహా వివిధ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేయడంతో లోక్‌సభ ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు, రాజ్యసభ ఈ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు.

3. ఇండి కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి ఈరోజు పార్లమెంట్ హౌస్‌లో నామినేషన్ దాఖలు చేశారు.

4. బల్గేరియాలో నిన్న జరిగిన అండర్ 20 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ 2025 లో భారత రెజ్లర్ తపస్య బంగారు పతకం గెలుచుకున్నారు.

**PARLIAMENT – ADJOURN**

బీహార్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ తో సహా వివిధ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేయడంతో లోక్‌సభ ఈ మధ్యాహ్నం వరకు వాయిదా పడింది. రాజ్యసభ 2 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశమైనప్పుడు , బీహార్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అంశంపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు నిరసనను ప్రారంభించాయి. స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టేందుకు ప్రయత్నించగా, ప్రతిపక్ష సభ్యు లు నిరసన కొనసాగించడంతో సభను మధ్యాహ్నం వరకు వాయిదా వేశారు.

బైట్ ... ఓం బిర్లా

రాజ్యసభలో   కూడా   ఇటువంటి దృశ్యాలే కనిపించాయి. ఉదయం 11 గంటలకు సభ సమావేశమైనప్పుడు, పలు అంశాలపై వివిధ రాజకీయ పార్టీల నుండి తనకు 18 వాయిదా నోటీసులు వచ్చాయని, అయితే నిబంధనల ప్రకారం ఆ నోటీసులను తిరస్కరించినట్లు డిప్యూటీ చైర్మన్ హరివంశ్   చెప్పారు.  అయినప్పటికీ సభ్యులు నిరసన కొనసాగించడంతో   సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

బైట్ ... హరివంశ్

**NSD**

## PM BIHAR-WB VISIT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి బీహార్ లోని గయలో దాదాపు 13 వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేస్తారు.  ఉత్తర, దక్షిణ బీహార్ మధ్య అనుసంధానాన్ని పెంచే గంగా నదిపై అవుంటా-సిమారియా వంతెన ప్రాజెక్టును   ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ప్రయాణీకుల ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు సరుకు రవాణాను పెంచే జాతీయ రహదారి-31లో నాలుగు లేన్ల రహదారి భక్తియార్‌పూర్ నుండి మోకామా ను ప్రారంభిస్తారు. ముజఫర్‌పూర్‌లో హోమి భాభా క్యాన్సర్ హాస్పిటల్   ,  పరిశోధనా కేంద్రాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. గయ , ఢిల్లీ మధ్య అమృత్ భారత్ ఎక్స్  ప్రెస్‌ను, వైశాలి, కోడెర్మా మధ్య బుద్ధిస్ట్ సర్క్యూట్ రైలును మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు.   పశ్చిమ బెంగాల్ పర్యటనలో  నరేంద్రమోదీ  5 వేల   2 వందల  కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చే స్తారు. కోల్‌కతాలో కొత్తగా నిర్మించిన మెట్రో రైలు సేవలను  మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. హౌరా , పరిసర గ్రామీణ ప్రాంతాలు , కోల్‌కతా మధ్య  అనుసంధానాన్ని పెంచే  1,200 కోట్ల రూపాయల విలువైన   7.2 కిలో  మీటర్ల పొడవైన ఆరు లేన్ల ఎలివేటెడ్ కోనా ఎక్స్‌ప్రెస్ వే కు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు.

NSD

**JAISHANKAR-IRIGC**

భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గత నాలుగు సంవత్సరాల్లో 5 రెట్లు పెరిగిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ చెప్పారు. మాస్కోలో జరిగిన 26వ భారత్, రష్యా అంతర్ ప్రభుత్వ కమిషన్ సమావేశానికి రష్యా మొదటి ఉప ప్రధానమంత్రి డేనిస్ మంత్ రోవ్ తో కలిసి సహ్ అధ్యక్షత వహించిన సందర్భంగా మాట్లాడుతూ జైశంకర్... 2021 లో 13 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యం, 2024-25 లో 68 బిలియన్ డాలర్లకు పెరిగిందని చెప్పారు.

NSD

**బ్రేక్**

**REDDY – NOMINATION**

ఇండి కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి ఈరోజు పార్లమెంట్ హౌస్‌లో నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే , సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ , NCP (SCP) నాయకుడు శరద్ పవార్ , సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్ , DMK నేత తిరుచ్చి శివ , TMC నాయకుడు శతాబ్ది రాయ్, తదితరుల సమక్షంలో సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు, సుదర్శన్ రెడ్డి - పార్లమెంటు భవన సముదాయం లోని ప్రేరణ స్థల్ వద్ద మహాత్మా గాంధీ, ఇతర ప్రముఖ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించారు. నామినేషన్ల పరిశీలన రేపు జరుగుతుంది. ఈనెల 25 నాటికి నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. వచ్చే నెల 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. అనారోగ్య కారణాల వల్ల గత నెలలో జగదీప్ ధంఖర్ రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఇది 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక అవుతుంది. ఉపరాష్ట్రపతిని లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది.

NSD

**ASHWINI VAISHNAW-SPECIAL TRAIN**

దీపావళి, ఛత్ పండుగల సందర్భంగా 12 వేల ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. జనరల్ క్లాస్ ప్రయాణికుల సౌలభ్యం కోసం ఢిల్లీ , గయ , సహర్సా, అమృత్సర్ , ఛప్రా, ఢిల్లీ, ముజఫర్‌పూర్, హైదరాబాద్‌లను అనుసంధానించే లా నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. నవంబర్ 17 - డిసెంబర్ 1 మధ్య తిరుగు ప్రయాణాలతో అక్టోబర్ 13 - 26 మధ్య ప్రయాణించే ప్రయాణీకులకు రాకపోకల ప్రయాణ ఛార్జీలపై 20 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు కూడా మంత్రి వివరించారు.

**సౌండ్ బైట్ ... వైష్ణవ్**

NSD

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 31 వ తేదీ ఆధివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 125వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

**IMD**

గుజరాత్ ప్రాంతంలో ఈరోజు అతి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. సౌరాష్ట్ర , కచ్‌లలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని IMD తెలిపింది. మహారాష్ట్ర , ఈశాన్య ప్రాంతాలలో వచ్చే రెండు మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. రేపటి వరకు బీహార్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరాఖండ్, కొంకణ్, గోవాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూ కాశ్మీర్ , లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, బీహార్, జార్ఖండ్,

ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో రాబోయే మూడు రోజుల పాటు ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

## U20 WORLD WRESTLING

బల్గేరియాలో నిన్న జరిగిన అండర్ 20 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ 2025 లో భారత రెజ్లర్ తపస్య బంగారు పతకం గెలుచుకున్నారు. మహిళల 57 కిలోల విభాగం ఫైనల్ లో తపస్య – నార్వేకు చెందిన ఫెలిసిటాస్ డొమాజేవా ను 5-2 తేడాతో ఓడించింది.

**NSD**

**KHELO INDIA**

జమ్మూ కశ్మీర్ లోని శ్రీనగర్ లో మూడు రోజుల ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ ఈరోజు ప్రారంభమైంది. 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 5 వందల మందికి పైగా అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొంటారు. కేంద్ర యువజన క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ కడ్సే, లెఫ్ట్ నెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ సాయంత్రం శ్రీనగర్ లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

**NSD**

## HOCKEY - MEN'S ASIA CUP

ఈనెల 29 నుండి వచ్చే నెల 7 వరకు బీహార్ లోని రాజ్‌గిర్‌లో జరిగే పురుషుల ఆసియా కప్ కోసం హాకీ ఇండియా 18 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. జపాన్, చైనా, కజకిస్తాన్ లతో పాటు భారత్ పూల్ Aలో ఉంది.

NSD

**SB::DIVYA DPP 21.08.2025**

## PARLIAMENT - ADJOURN

Lok Sabha has been adjourned till noon, while the Rajya Sabha till 2:00 PM, following vociferous protests by Opposition parties over various issues, including Special Intensive Revision (SIR) of the electoral roll in Bihar. When

the Lok Sabha assembled at 11:00 AM, the Opposition parties began a protest demanding a discussion on the issue of SIR. Lok Sabha Speaker Om Birla began Question Hour, but due to the Opposition uproar, he adjourned the House till noon.

Similar scenes were witnessed in the Rajya Sabha. When the Rajya Sabha assembled at 11:00 AM, Deputy Chairman Harivansh said that he had received 18 adjournment notices from various political parties on different issues. He, however, rejected notices, citing the ruling. Following this, the Opposition members started sloganeering. Mr. Harivansh had tried to run Zero Hour, but due to the Opposition's protest on SIR, it was not transacted. As the pandemonium continued, the Deputy Chairman adjourned the House till 2:00 PM.

**<><>PARLIAMENT/1141 HRS**

**GAURAV P-I 20.08.2025**

**PM BIHAR-WB VISIT**

Prime Minister Narendra Modi will visit Bihar and West Bengal on 22nd of this month. During the visit, the Prime Minister will lay the foundation stone and inaugurate multiple development projects worth around 13 thousand crore rupees at Gaya in Bihar. Mr. Modi will inaugurate Aunta-Simaria bridge project on River Ganga that will enhance connectivity between North and South Bihar. He will also inaugurate the four-lane Bakhtiyarpur to Mokama section of NH-31 which will ease congestion, reduce travel time, and enhance passenger and freight movement. In a major boost to health infrastructure, the Prime Minister will inaugurate the Homi Bhabha Cancer Hospital and Research Centre at Muzaffarpur. This state-of-the-art facility will provide advanced and affordable cancer care to patients in Bihar and neighbouring states, reducing the need to travel to distant metros for treatment. He will also lay the foundation stone for a series of urban infrastructure projects worth around 1,260 crore rupees. Mr Modi will flag off the Amrit Bharat Express between Gaya and Delhi, and the Buddhist Circuit Train between Vaishali and Koderma.

During his visit to West Bengal, Mr Modi will lay the foundation stone and inaugurate multiple development projects worth over 5,200 crore rupees. He will also flag off metro train services on the newly constructed sections in Kolkata. Mr Modi will also lay the foundation stone of 7.2 kilometre long six-lane elevated Kona Expressway worth over 1,200 crore rupees. This

intiative will enhance connectivity between Howrah, the surrounding rural areas, and Kolkata.

**<><>SHIVANG/PALLAVI/2103 HRS**

**SB::DIVYA DPP 21.08.2025**

**REDDY - NOMINATION**

I.N.D.I.A. bloc Vice Presidential nominee, former Supreme Court Judge B Sudershan Reddy, today filed his nomination at Parliament House. Congress President Mallikarjun Kharge, Senior Congress leader Sonia Gandhi, NCP (SCP) leader Sharad Pawar, Samajwadi Party leader Ram Gopal Yadav, DMK leader Tiruchi Shiva and TMC leader Shatabdi Roy, among others, were present on the occasion. Ahead of filing nomination for vice-presidential elections, Mr Reddy paid floral tributes to the Father of the Nation, Mahatma Gandhi, at Prerna Sthal in Parliament House complex, which houses statues of India's eminent leaders and freedom fighters.

The scrutiny of the nominations will take place tomorrow. The nominations can be withdrawn by the 25th of this month. The Vice Presidential Election will be held on the 9th of next month. The election has been necessitated due to the resignation of Jagdeep Dhankhar, who tendered his resignation last month, citing health reasons. This will be the 17th Vice Presidential election. The Vice-President is elected by an Electoral College, which consists of the members of the Lok Sabha and Rajya Sabha.

**<><>PARLIAMENT/1159 HRS**

**SJ MP-II 20.08.2025**

**HOCKEY - MEN'S ASIA CUP**

Hockey India has announced the 18-member Indian men's squad for the upcoming Men's Asia Cup, which will be held in Rajgir, Bihar from August 29 to September 7. India is placed in Pool A along with Japan, China, and Kazakhstan. The team will begin its campaign against China on August 29, followed by matches against Japan on August 31 and Kazakhstan on September 1. Veteran drag-flicker Harmanpreet Singh will continue to lead the Indian men's hockey team as captain. The squad features a balanced mix of experienced players across all positions.

**MAYUR/NET/0302 HRS**

Railways will operate 12,000 special trains for Bihar during Diwali and Chhath Puja. Railway Minister Ashwini Vaishnaw made this announcement following a meeting in Delhi with Bihar NDA leaders to assess railway

preparations for the upcoming festivals. Mr. Vaishnaw stated that, based on discussions regarding the travel needs of the public, the ministry has planned not only additional trains but also several new schemes and infrastructure initiatives to improve services.

**[S/B-ASHWINI TRAIN -26SECS]**

Mr Vaishnaw said, four new Amrit Bharat trains will be launched to connect Delhi and Gaya, Saharsa and Amritsar, Chhapra and Delhi, as well as Muzaffarpur and Hyderabad for the convenience of general class passengers.

The Minister further explained that passengers traveling between October 13 and 26, with return journeys between November 17 and December 1, will get confirmed tickets along with a 20 per cent discount on return fares, under a new experimental scheme.

**<><><>**

External Affairs Minister Dr S Jaishankar has said that over the last four years, India-Russia bilateral trade in goods has increased, more than five-fold from 13 billion dollars in 2021 to 68 billion dollars in 2024-25. Dr Jaishankar stated this while co-chairing the 26th India-Russia Inter-Governmental Commission meeting in Moscow with Russian First Deputy Prime Minister Denis Manturov.

**<><><>**

In Jammu & Kashmir, the three day Khelo India Water Sports Festival, is beginning today till Saturday August 23, at the iconic Dal Lake in summer capital Srinagar. More than 500 athletes from 36 states and union territories will be participating in Competitive sports events of rowing, canoeing and kayaking. Union Minister of State for Youth Affairs Raksha Nikhil Khadse, Lieutenant Governor Manoj Sinha and CM Omar Abdullah will grace the inaugural ceremony at SKICC Srinagar this evening.

**<><><>**

Indian wrestler Tapsya clinched gold medal at the U20 World Wrestling Championships 2025 in Bulgaria yesterday. Tapasya defeated Norway's Felicitas Domajeva 5-2 in the women's 57kg category final.

**SJ MP-I 21.08.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a red colour warning for extremely heavy rainfall over Gujarat region today. The IMD said that heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall is expected over Saurashtra and Kutch today. It also forecast heavy to very

heavy rainfall at isolated places over Maharashtra and North-Eastern parts of the country for the next two to three days. Heavy rainfall is also likely over Bihar, Chattisgarh, Rajasthan, Jharkhand, Madhya Pradesh, Odisha, Uttarakhand, Konkan and Goa till 22nd of this month.

The weather department said that thunderstorms along with lightning and gusty winds are very likely at isolated places over Jammu and Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Bihar, Jharkhand, Odisha, Telangana, West Bengal and Sikkim for the next three days.

**<><>AMAN/RISHU/0615 HRS**